# సింహప్రసాద్

# అద్దం



"అమ్మగారూ...బళ్ళొచ్చేశాయండి. రెండు బళ్ళండి. బళ్ళనిండా సామానుందండి" సంబరంగా అరుస్తూ లోపలికొచ్చాడు అబద్ధం.

ఏదో పనిలో వున్న కామాక్షమ్మగారు "మన బండ్లేనేమిట్రా" అంటూ వీధిలో కొచ్చారు.

"మన కోడలమ్మగారి సామాన్లండి. ఆరు ఎనక కార్లో వత్తన్నారంటండి" ఆమె వెనుకే వస్తూ అన్నాడు. పెద్ద తరహాగా ఒంటి మీద సట్టుమని సదేళ్ళైనా లేని అబద్ధం.

పందిరి మంచం, టేబులు, డ్రెస్సింగ్ టేబులు, గాడ్రేజ్ బీరువా, రెండు కుర్చీలు, పాచి పెట్టె వగైరా సామాన్లతో రెండు రెండెడ్ల బండ్లు ఇంటి ముందాగాయ్.

వాటినీ సామానునీ సంతృప్తిగా చూసి "ఇదిగో బండోళ్ళూ బండ్లని ప్రక్కగా నిలపండి. కోడలు ఇంట్లో అడుగుపెట్టిగానే ఆవిడ సామాన్లని లోపలికి తీసుకురావాలి అన్నట్టు మా కోడలూ వాళ్ళు బయల్దేరేరా లేదా" అనడిగిందావిడ.

"మేం బయల్దేరేప్పటికి బయల్దేరలేదండి. కారు కదండి ఎంత సేపట్లో వస్తారండి" అని ఒకరంటే "ఇంకాస్సేపట్లో కారొచ్చేస్తాదండి" అన్నాడు రెండో బండివాడు.

"సరే. బండ్లనిస్సేసి రండి కాఫీ ఇస్తాను. ఒరే అబద్ధం — కొత్త కోడలొస్తోందని మన వీధి వాళ్ళందరికీ చెప్పిరమ్మన్నా. అన్నట్టొరేయ్. చాకలోడ్ని కూడా పిలుచుకురా దిష్టి తియ్యాలి"

బుర్రూపి 'కూ' అంటూ కూత వేసుకుంటూ వెళ్ళి అందర్నీ రమ్మని చెప్పి చాకల్ని వున్న పళంగా రమ్మని కబురందించి పరుగున ఇంటికొచ్చేశాడు.

అప్పటికింకా కారు రాలేదు. తృప్తిగా నిట్టూర్చి అందర్నీ పిలిచినట్టు అమ్మగారికి చెప్పి బండ్ల దగ్గరికెళ్ళి సామాను పరిశీలించసాగాడు అబద్ధం.

అన్నీ అర్థమయ్యాయిగాని అట్టల్తో కట్టి వున్న డ్రెస్సింగ్ టేబుల్ ఏమిటో ఎందుకో అర్థం కాలేదు. అదేమిటంటూ అడిగాడు బండ్లవాళ్ళని.

"అదా...నిలువుటద్దంరా..." "అంటే..."

"అద్దంరా. నీ అంతెత్తుంటుంది"

అపనమ్మకంగా చూశాడు వాడు. తనింట్లో తల్లి వుపయోగించే అద్దం ముక్కని చూశాడు. తను పని చేస్తోన్న కామాక్షమ్మగారింట్లో రెండు అరచేతులంత గుండ్రటి అద్దాన్ని చూశాడు. అంతేగాని తనంతెత్తున్న అద్దానెప్పుడూ ఎక్కడా చూళ్ళేదు. అసలంత అద్దం వుంటుందంటే నమ్మకం కలగటం లేదు కూడానూ.

"నిజమేనా?" —ఆశ్చర్యపోతూ అడిగాడు మళ్ళీ.

"నిజవేరా — పెద్ద పెద్దోరింట్లో పెద్దపెద్ద అద్దాలుంటాయి"

"నేను సూడనా?"

"సూద్దువుగాన్లే, అయ్యగారొచ్చేక అట్టవిప్పి లోపలెడతాం గదా..."

ఇంతలో రయ్‌మంటూ చిన్న కారొచ్చి ఆగింది.

"అమ్మగారూ అమ్మగారూ...కారొచ్చేసిందండి" సంతోషం పట్టలేక గట్టిగా అరుస్తూ అన్నాడు అబద్ధం.

"ఆడోళ్ళెవరూ రాలేదురా. గమ్మునెళ్ళి కోడలొచ్చేసిందని పిల్చుకురా" హడావిడిగా అందావిడ.

అబద్ధం ఇరుగుపొరుగు ఇళ్ళకెళ్ళి చెప్పి వచ్చేసరికి పదిపదిహేను మంది ఆడవాళ్ళొచ్చేశారింటికి.

కొత్తకోడలింకా కార్లోనే కూర్చునుంది. ఆవిడ్ని తీసుకొచ్చిన అయ్యగారు వీధరుగుమీద వాలుకుర్చీలో కూర్చుని చుట్ట చుట్టుకుంటున్నారు.

"ఒరే అబద్ధం — చాకలి సచ్చినోడింకా రాలేదురా"

"రాలేదాండీ? వున్న పళంగా వచ్చేయ్యమన్నానండి"

"వాడికేమొచ్చిందోగాని రాలేదింకా. కోడల్నెంత సేపు వీధిలో నిలబెడతాం గాని నువ్వు దిష్టిముద్దలు తీసెయ్యరా"

"అలాగేనండి"

మూడు ఎర్రి దిష్టిముద్దలు పళ్ళెంలో పెట్టుకునెళ్ళి కోడలికి దిష్టితీసి పారేశాడు అబద్ధం.

కొత్తకోడలు సుభద్ర ఇంట్లో అడుగుపెడుతోంటే కామాక్షమ్మ గారికన్నా ఎక్కువ సంబరపడ్డాడు అబద్ధం. పెళ్లిలో కన్నా అందంగా బంగారు తీగలా మహాలక్ష్మిలా వుందనుకున్నాడు పదేపదే.

అమ్మలక్కల్ని పరిచయం చేశాక "వీడు పని కుర్రోడు. చాలా చురుకైన వాడులే"అని పరిచయం చేశారు కామాక్షమ్మగారు.

"నీ పేరేమిట్రా"

"అబద్ధమండి"

"అదేం పేర్రా"

"పుట్టినపిల్లలెవరూ దక్కటం లేదని వీడూ అబద్ధమే. అనుకుంటే దక్కుతాడని ఆ పేరెట్టారు"

"బావుంది" సానుభూతిగా చూస్తూ అంది సుభద్ర.

ఏనుగెక్కినంత సంబరపడ్డాడు అబద్ధం.

భూషయ్యగారి సూచనలందుకుంటూ బండివాళ్ళు పందిరి మంచం, డ్రెస్సింగ్ టేబుల్ వగైరాలని ఇంట్లోకి చేరవేస్తోంటే అబద్ధం కూడా సాయపడ్డాడు.

డ్రెస్సింగ్ టేబుల్ కమర్చిన నిలువుటద్దం, దాని కిరుప్రక్కలా అద్దం చుట్టూ తొండాలు చాచి నిలుచున్న ఏనుగులూ వాడికి బాగా నచ్చాయ్. ఆ అద్దం ముందు నిలబడి అద్దంలో తన బొమ్మ చూసుకోవాలనెంతో ముచ్చటేసింది. కాని కామాక్షమ్మగారు వాడ్ని దగ్గరికి రానివ్వలేదు. "జాగర్తొరేయ్. దూరంగా వుండు. కొత్త అద్దం. ప్రాణంతో సమానంగా చూసుకోవాలి. ఏ మాత్రం అజాగ్రత్తగా వున్నా ముక్కలవుతుంది" అంటూ ఇరుగమ్మకీ పొరుగమ్మకీ కోడలు తెచ్చిన సామాన్లు చూపిస్తూ గొప్పగా వర్ణించసాగిందావిడ.

కొత్త కోడలి ముందలా అవమానకరంగా మాట్లాడినందుకు అబద్ధం నొచ్చుకున్నాడు. అయినా అద్దం మీది మోజు వదులుకోలేక ఆ చుట్టుప్రక్కలే తచ్చాడసాగాడు.

మెల్లగా చీకటి పడింది. చంద్రుడు చుక్కల కన్నెల్తో డ్యూయెట్ పాడటానికి ఆయత్తమవుతున్నాడు.

ఆయనింకా రాలేదేమిటి చెప్మా? బహుశా ఏ పనివల్లో ఆలస్యమై వుంటుందిలే. వురుకు పరుగులమీద వస్తూండివుంటారు — వచ్చేక రతీదేవిలా వున్న తననీ నిలువెత్తు అద్దాన్నీ చూసి ఏమంటారు? ఏం చేస్తారు?

ఛీ — సిగ్గు లేని ఆలోచనలు.

తనలో రేగుతున్న భావపరంపరకి సిగ్గుపడింది. బుగ్గలు గులాబీ మొగ్గలు కాగా వోరగా అద్దంలోకి చూసుకుంది.

తన విశాల నేత్రాలని చూసుకుని మురిసిపోయింది. అంతలో ఆ కళ్ళలో భర్త మధుమూర్తి కదిలాడు.


సిగ్గు శరీరాన్నంతా తడుముతోంటే అటే అతడ్నే చూస్తూండిపోయింది.

సిల్కు లాల్చీ గ్లాస్కో పంచె, మెడలో పులిగోరు,నిర్లక్ష్యం.

**కాపురానికి కొత్తగా వచ్చిన కోడలు భర్తరాకకోసం నిరీక్షించి అతడి స్నానానికి నీళ్ళు స్వయంగా దగ్గరుండి కబుర్లు చెబుతూ అన్నం పెట్టి ఆ తర్వాత తను తినడం లేక అతడితో కలసి భోంచెయ్యడంలోఎక్కువఆనందం ...**

అత్తగారి పిలుపుకి వులిక్కిపడి గబగబా పైట సర్దుకుని ఆయనొచ్చేశారేమోనని కంగారుగా హాల్లోకొచ్చింది. ఆయన కన్పించక పోయేసరికి కించిత్తు నిరాశపడి "ఏం అత్తయ్యా" అంది.

"భోంచేద్దువుగాని రామ్మా"




వదిలిన వుంగరాల జుట్టు, బట్టలకి పూసుకున్న కుసేగ పరిమళం, కాంక్షతో చూసే కళ్ళు, మెత్తగా మోహనంగ నవ్వే పెదవులు, కోలమీసం...

ఓహ్! ఎంత బావున్నారు?

పెళ్ళి కాక ముందు ఆఫీసరు హోదాగల వుద్యోగస్తుడ్ని పెళ్ళాడాలనీ స్కూటర్ మీద షికార్లు కొట్టాలనీ ఇద్దరూ కలిసి సాయంవేళల్లో షికారుకో సినిమాకో వెళ్ళాలనీ చక్కని కబుర్లుతో కలిసి భోంచెయ్యాలనీ ప్రతి రాత్రీ తొలిరాత్రిలా గడపాలనీ ఎన్నో ఎన్నెన్నో అనుకుంది. కలలు కంది.

హైస్కూలు చదువుతో ఆపిన నలభై ఎకరాల ఆస్తికి ఏకైక వారసుడైన .. మధుమూర్తితో తన వివాహం నిశ్చయమైనందుకు కొంచెం కలతపడ్డా కొంచెంగా దిగులుపడ్డా మెల్లగా సర్దుకుంది. డబ్బుకి లోటు లేదు గనుక ఒకరి క్రింద పని చెయ్యక్కర్లేకుండా స్వతంత్రంగా సరదాగా విలాసవంతంగా హాయిగా తీయగా గడపొచ్చనీ ఇద్దరూ చిలుకాగోరింకల్లా కాపురం చెయ్యొచ్చనీ అప్పుడప్పుడూ తీర్థయాత్రలకో విహారయాత్రలకో వెళ్తూండవచ్చనీ ఎన్నెన్నో వూహాలల్లుకుంది.

ప్రప్రథమంగా అతడ్ని చూసినప్పుడు శోభనపు పెళ్లికొడుకు వేషం ధరించిన సినీహీరోలా కన్పించా డు. కన్పించాడు. మొదటి మూడు రాత్రులూ అతడితో పెద్దగా మాట్లాడకపోయినా అతడ్నర్థం చేసుకోలేకపోయినా తనని తన కలల్ని గౌరవించి నిజం చేస్తాడన్న నమ్మకం మాత్రం బలంగా కలిగింది.

అందుకే పెళ్లైన నెలలోనే కాపురానికి తీసుకెళ్తానంటే అడ్డు చెప్పకుండా వచ్చింది. తన సంసారాన్ని తన వూహల కనుగుణంగా తీర్చి దిద్దుకోవాలన్న ఆశతో ఆరాటంతో వచ్చింది.

ఇవాళ తనింట్లో తన మంచం మీద ఆయన్తో తీయగా గడపబోతోంది. అనంతసంసారయాత్రకి మొదటి అడుగువెయ్యబోతోంది.

"అప్పుడే ఎందుకులెండత్తయ్యా. ఆయనొచ్చేక..."

కోడలి మొఖంలోకోసారి చూసి మగాళ్లకో పనా ఒక లోకవా. ఎప్పుడో వస్తారు. వాళ్ళొచ్చేవరకూ మనం తినకుండా కూర్చుంటే మన పని అయినట్టే. వెళ్లి కాళ్లు కడుక్కురా" అనేసిందావిడ మరోమాట కవకాశమివ్వ కుండా.

కాపురానికి కొత్తగా వచ్చిన కోడలు భర్తరాక కోసం నిరీక్షించి అతడి స్నానానికి నీళ్లు స్వయంగా దగ్గరుండి కబుర్లు చెబుతూ అన్నం పెట్టి ఆ తర్వాత తను తినడం లేక అతడ్తో కలిసి భోంచెయ్యడంలో ఎక్కువ ఆనందం పొందుతుందనీ అలా చెయ్యడం కోసం తహతహలాడుతుందనీ ఆవిడకు తెలీదూ!? అనుకుంది. మరేమన్లేక నిట్టూర్చి కదిలింది.

"చిన్నమ్మగారూ— నానెల్తానండి. షోడా తెమ్మన్నారా?" గది తలుపులు చొరవగా తోస్తూ అడిగాడు అబద్దం.

నిలువుటద్దంలో తనని తాను తనివితీరా చూసుకోవాలంటే గదిలోకి వస్తూపోతూ చిన్నమ్మగారి దగ్గర చనువు పెంచుకోవాలని నిశ్చయించుకున్నాడు వాడు. ఆ ప్రయత్నంలో భాగంగానే అడిగాడు.

"ఇప్పుడు షోడా ఎందుకూ?"

"నొప్పిగా వుంటే షోడా తెప్పించుకుంటారండి అమ్మగారు. షోడా తాగితే కడుపు ఇంచక్కా వుంటుం దండి."

చిన్నగా నవ్వి "వద్దులే" అంది సుభద్ర.

"ఏం కావాలన్నా సరే ఒరే అబద్దం అని పిలవండి సాలు రెక్కలు కట్టుకునొచ్చి వాల్తాను. ఈడు సిన్నోడు ఏం సేత్తాడనుకోమాకండి. చిన్నయ్యగారికి షోడాలూ కనకయ్య కొట్లోంచి బ్రాందీ కాయలూ నేనే తెస్తానండి" గర్వంగా అన్నాడు.

అదిరిపడింది సుభద్ర. "ఏం తెస్తావూ? బ్రాందీ కాయలా? మీ చిన్నయ్య గారు తాగుతారా?"

ఇబ్బందిపడిపోయాడు వాడు. నాలిక్కొరుచుకుని బుర్ర గోక్కుంటూ ఏదో గొణగబోతుంటే కామాక్షమ్మగారు పిలిచారు వాడ్ని. "ఇప్పుడే వత్తానండి." అని తుర్రుమన్నాడు.

శిలా ప్రతిమలా కూర్చుండిపోయిందామె.

తను విన్నది నిజమా? ఆయన తా... గుతారా?

కన్నీళ్లు పొంగివచ్చాయ్.

తన వూహా సంసారంలో సిగరెట్లకి తప్ప మరే దురలవాట్లకీ స్థానంలేదు. తాగుడూ పేకాటలూ వ్యభిచారం, గుర్రప్పందాలూ— వూహాహా వాటికి రవ్వంత స్థానం కూడా లేదు. అవేమీ తెలీని బుద్ధిమంతుడు తన భర్త. ఆదర్శ దాంపత్యం తమది.

మరి...

ఏంచేయాలో తోచలేదు. దుఃఖం పొంగివస్తుంటే నిగ్రహించుకోవటం సాధ్యం కాలేదు. కొంచెం సేపు ఏడ్చి కళ్లు తుడుచుకుంది. తలెత్తి చూసిన ఆమె కళ్లల్లో అద్దంలోని తన ప్రతిబింబం పడింది. గబుక్కున డ్రెస్సింగ్ టేబుల్ దగ్గరికెళ్లి చూసుకుంది.

కొన్ని నిమిషాలవరకూ గులాబీలని తలపించేలా కోమలంగా అందంగా, తృప్తిగా వున్న మొఖం ఇప్పుడు నీలిమేఘాచ్ఛాదిత ఆకాశంలా వుంది. కళ్ళు వుబ్బి భయం భయంగా చూస్తున్నాయి.

ఛా— ఇప్పుడేమయ్యిందనీ ఇదవ్వటం? తెలిసీ తెలీని కుర్రాడేదో అంటే అది నమ్మి కొంపలంటుకు పోయినట్టు ఏడ్చెయ్యటమేనా? మందు అలవాటున్న ఏ స్నేహితులో వస్తే వారికోసం తెప్పిస్తే వాడు ఆయనే తాగారనుకున్నాడేమో? నిజమేమిటో తెలుసుకోకుండా దేవుళ్లాంటి భర్త ననుమానించటం ఘోరం కదూ? అసలు తన కలల్లో అనుమానాలకీ అపార్థాలకీ చోటులేదు. ఏమైనా అనుమానాలొస్తే గిస్తే ఒకర్నొకరు అడిగి చర్చించుకుని అనుమాన నివృత్తి చేసుకోవాల్తప్ప లోలోన కుళ్లిపోకూడదు.

ఒకవేళ నిజంగా కొంచెంగా మందు అలవాటున్నా మెల్లగా ప్రేమగా చెప్పి మాన్పించొచ్చులే. చెప్పేలా చెబితే ఆడదాని మాట. అందునా క్రొత్తకోడలిమాట వినని మగాడెవరుంటారు?



దెయ్యం

"అయితే మీరు ముప్ఫయి ఏళ్ళ క్రితం దెయ్యాన్ని చూశారన్నమాట" అంది తాయారు.

"చూట్టం ఏమిటి ఖర్మ, కాపురం చేస్తూంటేను..." అన్నాడు తాతారావు.

—డి. సీతాదేవి (తెనాలి)

గబగబా కళ్లు తుడుచుకుంది. ఇంత పౌడరు ముఖానికద్దుకుని వీధిలోకొచ్చి భర్త వస్తున్నాడేమోనని చూసి నిరాశపడి నిట్టూర్చింది.

"ఇంకా పడుకోలేదా సుభద్రా" అరుగుకో ప్రక్కన వాలుకుర్చీలో కూర్చుని చుట్ట కాలుస్తోన్న భూషయ్యగారన్నారు.

అంతవరకూ మావగార్ని గమనించనందుకు తిట్టుకుంటూ "పడుకుంటున్నానండి" అన్చెప్పి గదిలోకొచ్చేసింది.

వాచీ చూసింది. తొమ్మిదిన్నర.

ఎప్పుడో ఆరున్నరకి పెట్టుకున్న పూలు మొఖం వేలాడేసుకుని చూస్తున్నాయ్ దిగులుగా.

ఏ మాత్రం చప్పుడైనా ఆయనొచ్చారేమోనని వులిక్కిపడి లేచి చూస్తూ నిరాశ నిస్పృహలతో వేగిపోతూ కలత నిద్రపోయింది సుభద్ర.


మర్నాడు వుబ్బివున్న కోడలి మొఖాన్ని చూసి "అలా వున్నావేం సుభద్రా" అనడిగారు కామాక్షమ్మగారు.

"ఏం లేదండత్తయ్యా. కొత్తచోటు కదూ సరిగా నిద్ర పట్టలేదు"

"ముందంతేలే. నాల్రోజుల్లో అంతా అలవాటైపోతుంది."

మరి మాట్లాడకుండా పెరట్లోకెళ్లింది.

ఏదో పని చేస్తోందన్న మాటే గాని సుభద్ర మెదడు నిండా ఒకటే ప్రశ్న. రాత్రి ఆయనెందుకు రాలేదు? భార్య తొలిసారిగా కాపురానికొచ్చిన నాడైనా వేళకి ఇంటికెళ్దామన్న ధ్యాస కూడా లేదంటే ఏమనుకోవాలి?





తేడా!

"స్థిరాస్థికీ చరాస్థికీ తేడా ఏమిట్రా రఘూ!" అడిగారు మాస్టారు.

"మీ ఇనప్పెట్టెలో వుండే ధనం స్థిరాస్థి. అది పట్టుకు పోయే మీ అమ్మాయి లేక అబ్బాయి చరాస్థి" అన్నాడు రఘు.

—వి. హిరమ్మయి (హైదరాబాద్)

"చిన్నమ్మగారూ— అద్దం బీరువా తుడవనాండి?" గుడ్డముక్క చేతబట్టి అడిగాడు వుల్లిపాయలు కోస్తోన్న సుభద్రని అబద్ధం.

ఆమె ఏదో అనబోయేలోగా "కొత్త అద్దాన్ని తుడవటం ఎందుకురా నీమొఖం. ఒక్కరోజులోనే దుమ్ము పట్టడానికి మనిల్లు అంత దుమ్ముకొట్టుకుపోయి లేదుగానీ వెళ్లి గేదెలకి కుడితి పెట్టిరా" అన్నారు కామాక్షమ్మగారు.

వాడు అయిష్టంగా కదిలాడు.

మధ్యాహ్నమైనా భర్త రాకపోయేసరికి ఏ వూరెళ్లారో అడిగి తెలుసుకుందామనిపించింది సుభద్రకి. కానేదో సంకోచం అడ్డొచ్చి నోరు తెరచి అడగలేకపోయింది. ఆమె పరిస్థితిని చూచాయిగా గ్రహించిన కామాక్షమ్మగారు ఏమీ చెప్పలేదు కూడానూ.

కామాక్షమ్మగారేదో పేరంటానికెళ్లారు. ఏమీ తోచక సుభద్ర 'సంసార స్వప్నం' నవల తిరగేస్తోంటే "చిన్నమ్మగారూ" అంటూ వచ్చాడు అబద్ధం.

"రారా"

"ఏమైనా కావాలా అమ్మగారూ?"

"ఏముద్దుగాని కూర్చో"

నేలమీద చతికిలబడ్డాడు.

"ఏమైనా కబుర్లు చెప్పరా బోరుకొడుతోంది"

"అయ్యబాబోయ్ ఏం చెప్పనండీ" అన్నాడు. ఆమెతో ఏదో మాట్లాడుతున్నాడన్న మాటేగానీ వాడి దృష్టంతా అద్దంమీదే వుంది.

నిగనిగల్తో మెరుస్తోన్న కొత్త అద్దం, దానికిరుపక్కలా తొండాలు చాచి నిలబడ్డ ఏనుగులు, అద్దం చుట్టూవున్న చెక్కమీద చెక్కిన నగిషీపనితనం వాడికి చాలా బాగా నచ్చాయి. ఆ అద్దంలో ఒక్కసారి చూసుకోనిస్తే ఎంతబావుణ్ణో అనుకుంటున్నాడు.

"మీ చిన్నయ్యగారి గురించేమైనా చెప్పరా" కొంచెం సిగ్గుపడ్తూనే వుత్సుకతతో అడిగింది.

"చిన్నయ్యగారు శానా మంచోరండి. టూరింగ్ ఆల్లో సినిమా సూడమని డబ్బులిత్తారండి"

"అందుకేనా మంచివారంటున్నావు" నవ్విందామె.

"నిజంగా మంచోరండి. నామీదొట్టండి"

"నువ్వూ మంచోడివే. మీ అయ్యగారూ మంచోరేలే" అంది "మీ అయ్యగారే వూరెళ్లారో తెలుసట్రా" అని అడగబోయే మానేసింది.

"అలమారనిండా పుస్తకాలూ నానా చెత్తా వున్నాయి శుభ్రం చేసి సరిగ్గా సర్దుదాం రా"

"అన్నీ సరిగ్గా సర్దితే అయ్యగారికెంతో నచ్చుద్దండి"

"అహా— అలాగా" అంటూ అలమారలోని కాగితాలనీ పుస్తకాలనీ గుడ్డల్నీ బయటికి తీస్తోంటే కొన్ని సెక్స్ పుస్తకాలూ పేక దొంతర్లూ కన్పించాయి.

ఆమె గుండెలు ఝల్లుమన్నయ్.

"ఇన్ని పేకలున్నాయేమిటి?" వెర్రిగా చూస్తూ అడిగింది.

"చిన్నయ్యగారివ్యండి"

"పేకాట ఆడతారా?"

తలూపేడు.

చేస్తున్న పనినాపి మంచంమీద కూలబడింది.

తను కట్టుకున్న బంగారు గూడు మెల్లమెల్లగా కూలిపోతున్నట్టనిపించి వణకిపోయింది.

ఆమె ఎందుకలా అయిపోయిందో అర్థంగాక బ్రమ్మపడి చూస్తూండిపోయాడు అబద్ధం.

నాకు ఒంట్లో బాగోలేదు. కాస్సేపు పడుకుంటాను నువ్వెళ్లు"

నోరుమాట్లాడకుండా వెళ్లిపోయాడు వాడు బుర్రగోక్కుంటూ.

మరికాస్సేపటికి పేరంటానికి వెళ్లిన కామాక్షమ్మగారు కొందరాడవాళ్లని వెంటబెట్టుకు నొచ్చారు. కోడలి గురించీ కోడలి పుట్టింటి గురించీ కోడలు తెచ్చిన చీరె సారెలగురించీ సామాన్ల గురించీ గొప్పగా వర్ణించి చెబుతూ చూపించిందామెకు.

సుభద్ర కొంచెంనీరసంగా వుండటం చూసి "అదేవిటమ్మాయ్ అలాగున్నావ్" అనడిగింది ఆత్రంగా

"ఏం లేదండీ."

"అరె. అద్దం నిండా ఆ మరకలేవిటి సుభద్రా. అబద్ధం గాడు గాని గదిలో కొచ్చాడా? ఈ అద్దం వచ్చినప్పటినుంచి చూస్తున్నానుగా వాడిదృష్టంతా దీనిమీదే వుంది. జాగ్రత్త సుమా ఏ ఆకతాయి పనో చేస్తే బంగారంలాంటి అద్దం ముక్కలవుతుంది.

"ఇందాక అరమాల సర్దుతోంటే దుమ్ముపడిందని తుడిచానత్తయ్యా."

"అబ్బెబ్బె. తడిగుడ్డతో తుడవాలమ్మాయ్. తడిగుడ్డతో తుడిస్తే. మల్లెపూవులా మెరుస్తుందనుకో"

తలూపింది సుభద్ర.

"నీ కోడలు చందనపు బొమ్మలా వుంది కామాక్షమ్మా. పెద్దింటి సంబంధం కనుక నెల్లోనే కాపురానికి తీసుకొచ్చినా హంగులన్నీ పెట్టారు. పిల్లకూడా చూడముచ్చటగా వుంది. నెమ్మదస్తురాలు కూడానూ. మా కోడలూ వుంది ఎందుకూ ఓ మంచీ లేదు ఓ మన్ననాలేదు. చెప్పకుంటే 'సిగ్గుచేటు!'' అంటూ మూతి మూడు వంకర్లు తిప్పిందొకావిడ.


అత్తా కోడళ్లని పొగిడి వాళ్లెళ్లిపోయారు.

నా బాహ్యరూపాన్ని మాత్రమే మీరు చూడగలుగుతున్నారు. నాగుండెల్లో చెలరేగుతున్న బడబాగ్నుల్ని కొంచెమైనా మీరు చూడగలిగితే అలా మాట్లాడే వారు కాదనుకుంది సుభద్ర.

ఆ రాత్రీ మధుమూర్తి రాలేదు.

క్రితం రాత్రిలా ఒళ్లంతా కళ్లు చేసుకుని ఎదురుచూడలేదు.

ఏదో తెలీని నిస్పృహ నిర్లక్ష్యంగా నములసాగిందామెని! ఆయన త్రాగుతారు. పేకాడతారు. వ్యభిచారం



కూడా వుండేవుంటుంది. చేతినిండా డబ్బుంది గనుక చెయ్యాల్సిన పనులేమీ లేవు గనుక గుర్రప్పందాలకి వెళ్తూండివుండొచ్చు.

అంటే తనే వ్యసనాలుండకూడదని ఆకాంక్షించిందో ఆరాటపడిందో అవన్నీ అతళ్ళో మూర్తీభవించివున్నాయన్నమాట.

ఇంకాయన్నెవరు మార్చగలరు?

తన సంసారం నరకం గాకుండా ఎవరు రక్షించగలరు?

కళ్లాల్లేని గుర్రాల్లా ఆలోచనలు నిర్దాక్షిణ్యంగా తొక్కి పారేస్తోంటే అశాంతిగా ఆవేదనతో గడిపిందా రాత్రి సుభద్ర!

చిన్నమ్మగారూ. గలాబీ పూలండీ. మీకోసం మున్సీబుగారి దొడ్లోంచి కోసుకొచ్చానండి'' అబద్ధం అన్నాడు పూలందిస్తూ.

''ఎందుకురా''

''అదేటండి. ఆడోళ్లకి పూలంటే ఇష్టం గదండీ పెటుక్కోండమ్మగారూ. పూలెట్టుకుని నవ్వుతోంటే మీరెంచక్కా వుంటారు'' మెరుస్తోన్న కళ్లతో అన్నాడు.

''ఎవరికోసం పెట్టుకోవాలి? ఏం చూసి నవ్వాలి?'' స్వగతంగా అనుకుంది.

''అయ్యో అదేంటి చన్నమ్మగారూ— అద్దంమీద ఆ మచ్చలేటండి. తుడుత్తానుండండి.'' బాధపడ్తూ అన్నాడు.

''వద్దులేరా — అత్తయ్యగారు చూస్తే కోప్పడతారు. ఆనక నేను తుడుస్తాన్లే''

''జాగర్తగా తుడుస్తానమ్మగారూ''

''వద్దులేరా''

ఇంకేమనాలో ఎలా చెప్పి ఒప్పించాలో తెలీక దిక్కులు చూస్తోంటే ''ఏమే కోడలు పిల్లా'' అంటూ పాపాయమ్మ, సుబ్బాయమ్మా వస్తూండటం చూసి ''తాటకీ, లంకణీ వత్తన్నారండీ జాగత్తండి'' అనీ వెళ్లిపోబోయాడు.

ఆమె ఏదో అనబోయేలోగా వాళ్ళొచ్చి ''ఏరా మీ అమ్మగార్లేదూ?'' అనడిగారు.

''పెద్దమ్మగారు పశువులసాల్లో వున్నారండి. చిన్నమ్మగారున్నారండి'' అనెళ్ళిపోయాడు అబద్ధం.

''ఏమే కోడలుపిల్లా. గది గుమ్మం దాటి బయిటికి రావేమిటే'' అంటూ హాస్యమాడుతూ లోపలికొచ్చి సుభద్ర గురించీ ఆమె పుట్టింటి గురించీ పెట్టుపోతలగురించీ అడిగి తెలుసుకుని కామాక్షమ్మ నోటి గురించి నాలుగు ముక్కలు చెప్పి ''వెళ్తానమ్మా. అవతల బోల్డు పనుంది'' అంటూనే లేచే ప్రయత్నం చేయకుండా కబుర్లు చెప్పేరు.

''అవునుగాని పిల్లా — మీ ఆయనొచ్చాడేవిటే'' పాపాయమ్మ అడిగింది.

''వూర్నించింకా రాలేదండీ''

బుగ్గలు నొక్కుకుంటూ మొఖామొఖాలు చూసుకున్నారు సుబ్బాయమ్మా, పాపాయమ్మానూ.

''మీ అత్తగారలా చెప్పిందా.''సుబ్బాయమ్మ అడిగింది.

''ఏమండీ'' ఆమె ఎందుకలా అడిగిందో అర్థంగాక అంది సుభద్ర

''వాళ్లసంసారం గొడవ మనకెందుకులేవే. కామాక్షమ్మవింటే, మనల్ని తిట్టిపోస్తుంది'' అంటూనే ''మీ ఆయన వూళ్ళోనే వున్నాడే వెర్రిబాగుల్దానా'' అని లేచింది పాపాయమ్మ.

''వస్తాం పిల్లా. మేం చెప్పేమని మీ అత్తగారికి చెప్పకు సుమా.'' అని వెళ్లిపోయారిద్దరూ.


చేష్టలు దక్కికూర్చుండిపోయింది సుభద్ర.

ఆయన వూళ్లోనే వున్నారా? మరి... మరెందుకు రాలేదు? ఈ రెండ్రోజుల్నుండీ ఇంటికి రాకుండా ఎక్కడ గడుపుతున్నట్టు?

ఆలోచిస్తున్నకొద్దీ తల పగలసాగింది. కడుపు తరుక్కుపోసాగింది. దుఃఖం పెల్లుబికి రాసాగింది. శోకదేవతలా కూర్చుండిపోయింది?

''అప్పుడే వెళ్లిపోయారా చిన్నమ్మగారూ. హమ్మయ్య. వానెలిసిందనుకోండి. ఈళ్ళని తాటకీ లంకిణీ అంటారండంతా...'' అబద్ధం అన్నాడొచ్చి.

## సానుభూతి






లా

''ఏరా! పక్కింటి పిన్నిగారితో మా అమ్మ డన్‌లప్ టైరులా వుంటుందన్నావట...'' కోపంగా అడిగింది తాయారమ్మ.

''నేనలా అనలెదమ్మా! డన్‌లప్ టైరు మా అమ్మలా వుంటుందన్నా?'' చెప్పాడు మోహన్.

—కె.ప్రసాద్ (గుంటూరు)

''మీ చిన్నయ్య గారెక్కడున్నారా?'' సూటిగా అడిగింది.

అదిరిపడ్డాడు వాడు. ఆమె కళ్లల్లో నీళ్ల చూసి కంగారుపడ్డాడు.

''చెప్పరా''

''మరండీ— మరేమోనండీ...''

''ఏంభయం లేదులే చెప్పు''

''మన పెద్ద తోటలో వున్నారండి''

''అక్కడేంజేస్తున్నరా రాత్రీ పగలూ?''

''మరండీ మూడ్రోజుల్నుండి ఏదో పండగ చేసుకుంటున్నారండి. చిన్నయ్యగారూ ఆళ్ల సావాసగాళ్లూ మావూళ్లోని పెద్దోరూ అక్కడే వున్నారండి. ప్రతి ఏడాదీ ఇట్టాగే అక్కడ పండగ చేసుకుంటారండి.''

''ఏం చేస్తారో తిన్నగా చెప్పరా'' కాస్త కోపంగానే అంది.

''బోగం వాళ్లని తీసుకొచ్చారండి. ఆటా పాటా పేకాటా తిండీ తాగుడూ అన్నీ అక్కడేనండి.''

''ఆ...'' ఆమె గుండెలు గుభిల్లుమన్నాయ్.

కళ్లవెనుక కన్నీటి కుండలు భళ్లున బద్దలయ్యాయ్.

మోటు చేతుల్తో గులాబీమొగ్గలాంటి గుండెని, పిసికేస్తున్నట్టు విలవిల్లాడింది సుభద్ర.

''ఏటయిందమ్మగారూ''

''అంతా అయిపోయిందిరా. నేను కట్టుకున్న కలలన్నీ పేక మేడల్లా కూలిపోయాయిరా'' బావురుమందామె.

కలవరపడ్డాడు వాడు. ''చిన్నమ్మగారూ''

''నువ్వెళ్ళరా''

''చిన్నయ్యగారియ్యాల ఒచ్చేత్తారండి.''

''వూ''



కరిగించి

''సంగీతంతో శిలలని కరిగించ వచ్చు'' అన్నాడు విద్వాంసుడు విశ్వం, నాథ్‌తో.

''అలాగా...శిలలాంటి నా భార్యను కరిగించి పుణ్యం కట్టుకో'' అన్నాడు నాథ్.

—బి.ఎ. గణేష్ పాత్రో
(చినమేరంగి)

అయిష్టంగా కదిలాడు వాడు.

అత్తగారొచ్చి ఎన్ని సార్లు పిలిచినా ఆకలి లేదంటూ అన్నంమాని పడుకుంది సుభద్ర. కన్నీళ్లు ఏకధారగా కారుతూనే వున్నాయ్. ఆలోచిస్తోన్న కొద్దీ భయాలు త్రివిక్రములై భయపెడుతున్నాయ్. ఏడ్చి ఏడ్చి గుండెలవిసిపోతున్నాయ్.

మధుమూర్తి వచ్చాడు.

లేవకూడదను కుంటూనే లేచి కూర్చుంది. చూడకూడదనుకుంటూనే చూసింది.

అతడెప్పటిలా చలాకీగా వున్నాడు. శృంగార పురుషుల్లా వున్నాడు.

అపరిచిత పురుషుడ్ని చూసినట్టు చూసింది.

''ఏవిటలా వున్నావ్''

''.....''

''ఎప్పుడొచ్చావే'' కొంచెం విసుగు ధ్వనించిందతడి కంఠంలో.

''మొన్న''

అతడు బట్టలు మార్చుకొంటోంటే ''ఏవండీ. నేను విన్నది నిజమేనా?'' అంది మెల్లగా.

''అతడి నుదురు ముడివడింది.

''పెద్దతోటలో......'' ఆపైన చెప్పలేకపోయింది.

''అది నీకనవసరం'' సూటిగా వచ్చింది జవాబు.

వూహించని సమాధానానికి నిశ్చేష్టమెయ్యింది. ''అదికాదండీ. ఆ అలవాట్లు మానెయ్యండీ...''

తీవ్రంగా చూశాడతడు ''నాకు చెప్పేంత దానివ య్యావన్నమాట. చూడూ— నువ్వు నాభార్యవి. భార్యలాగే పడుండు. తప్ప నెత్తికెక్కి ఆడాలనుకుంటే నీ ఆటలు సాగవు. నాకెలా బావుంటే అలా వుంటాను. ఎక్కడ సుఖమనిపిస్తే అక్కడికెళ్తాను. పెళ్లానివిగనుక తిండీ బట్టా పడేస్తాను. బుద్ధిగా ఇంట్లో పడుండు. వెర్రి మొర్రి వేషాలేస్తే వచ్చినదారినే పుట్టింటి కెళ్లాల్సుంటుంది. ఒళ్లు దగ్గరుంచుకో.

గుండెల్లో సున్నిత ప్రదేశంలో తగలరానిచోట చావుదెబ్బ తగిలింది. ''ఏమండీ'' అంది ఏడ్చేస్తూ.

''నోర్ముయ్యి. నిన్ను బాదేసి హింస పెట్టేస్తున్నట్టు ఏడుస్తావెందుకు. ఛీ — ఇంటికొస్తే చాలు వెధవగోల...'' విసుగ్గా విసురుగా బీరువా తాళం తీసి విస్కీ క్వార్టర్ బాటిలందుకున్నాడు.

తన కళ్లముందే తన స్వప్నసౌధం నిట్టనిలువునా, కూలిపోవడం సహించలేకపోయింది. అతడు విస్కీ — కాదు కాదు విషం తాగుతోంటే భరించలేకపోయింది. ఆ విస్కీని పోసి తన జీవితాన్ని కాలుస్తున్నట్టనిపించింది. తాగుడు వల్లా ఇతర దుర్వ్యసనాల వల్లా దుఃఖ భాజనాలైన అనేకానేక సంసారాల్లో తనదీ ఒకటైనట్టూ ఎందరో అభాగ్య స్త్రీల కన్నీటి మడుగులో తన కన్నీరూ కలుస్తున్నట్టూ అన్పించింది. గుండెల్ని దహించింది.

ఒక్క వుదుటున లేచివెళ్లి ''వద్దండీ— తాగొద్దండీ. నేను భరించలేనండీ'' అంది సుభద్ర ఓ ప్రక్క ఏడుస్తూనే.

మాడ్చేస్తున్నట్టు చూసి మళ్లీ సీసా ఎత్తాడతడు.

''వద్దండీ — నన్ను చంపినా సరే తాగనివ్వను'' గబుక్కున సీసా పట్టేసుకుంది.

''దెష్టముండా'' అంటూ ఆమె నొక్క తోపు త్రోశాడు. ఆమె వెళ్లి డ్రెస్సింగ్ టేబుల్ మీద పడి ''అమ్మా'' అని అరిచింది.

అయినా అతడి కోపం చల్లారక ''చావు లంజా'' అంటూ చేతిలోని సీసా విసిరేశాడామెమీదకి. ఆమె ప్రక్కకి తప్పుకోవడంతో సీసావెళ్లి భళ్లున నిలువుటద్దం గుండెల్ని చీల్చి ముక్కలు చేసింది.

విసురుగా బయటికెళ్లిపోయాడు దౌర్జన్యం చెయ్యడమే మగతనం అనుకుంటూ మధుమూర్తి.

తరతరాల్నుంచీ మగాడి పురుషాహంకారానికి బలవుతోన్న స్త్రీలలానే సుభద్రకూడా అరచేతుల్లో మొఖం దాచుకుని బావురుమంది.

అద్దం పగిలిన శబ్దానికి పరుగునొచ్చిన అబద్దం ''అయ్యో! అయ్యో! అద్దం పగిలిపోయిందమ్మగారూ'' అన్నాడు ముక్కలు పట్టుకుని ఏడుపు స్వరంతో.

''ఏవయ్యిందే'' అంటూ హడావిడిగా వచ్చిన కామాక్షమ్మగారు అక్కడి దృశ్యం చూసి అగ్గిమీది గుగ్గిలమై ''ఒరి దౌర్భాగ్యపు వెధవా. బంగారం లాంటి అద్దాన్ని పొట్టనెట్టుకున్నావు కదురా'' అంటూ అబద్దం రెక్క పట్టుకుని గుంజుతూ వీపుమీద బాదుతోంటే ''ఆగండి'' అని అరిచింది సుభద్ర.

''ఏవిటే''

''అద్దం బద్దలు గొట్టింది వాడు కాదు''

''మరెవరు చేశారే ఆ పాపిష్టి పని''

''ఎవరు బద్దలు గొట్టారో మీకు తెలీదూ? నావంక చూసి చెప్పండత్తయ్యా. నేను మీ కూతుర్ననుకుని చెప్పండత్తయ్యా. మీకు నిజంగా తెలీదూ. నాగుండెల్ని ముక్కలు చేసిందెవరో నా బ్రతుకు కన్నీటి పాలు చేసిందెవరో మీకు తెలీదూ'' హిస్టీరియా పేషంట్లా అంది.

పిచ్చిదాన్ని చూసినట్టు చూశారు కామాక్షమ్మగారు ''ఇలా మాట్లాడుతున్నావేమిటే ఇవాళా. ఏ గాలో సోకినట్టుంది. దెయ్యాల వీరయ్యకి కబురంపుతానుండు''.

''తాళ్లకీ మంత్రాలకీ పగిలిన అద్దాలు అతుక్కోవు అత్తయ్యా''

కోడలివంకా పగిలిన అద్దం వంకా, ఏడుపు మొఖంతో అద్దం ముక్కలు ఏరుతూ సుభద్ర వంక సానుభూతిగా చూస్తోన్న అబద్దం వంకా వెర్రిగా మార్చిమార్చి చూస్తూండిపోయారు కామాక్షమ్మగారు కొన్ని క్షణాలపాటు! *

## సమస్య

